Follow: @ANNTELUGU
ANN తెలుగు
09-01-2025
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 39 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది : విశాఖ సభలో ప్రధాని మోదీ

**ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి**

ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ

**విశాఖపట్టణం, మహా :** తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని ప్రధాని మోదీ అన్నారు. విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం.

మిగతా 5లో

పొలిటిక్స్

## కేటీఆర్ ఆదేశాలతోనే విచారణలో అరవింద్ కుమార్

- అరవింద్ కుమార్ ఆదేశాలతోనే ఈడి విచారణలో బిఎల్ఎన్ రెడ్డి
- కేటీఆర్ చుట్టూ బిగిసిన ఉచ్చు



03

## బీర్ల ధరలను 33 శాతం పెంచాలని యూబీ కోరుతోంది

- ఏకపక్షంగా పెంచే ప్రసక్తే లేదు : మంత్రి జూపల్లి కృష్ణారావు
- మద్యం ధరలు పెంచితే భారం పడుతుందన్న మంత్రి
- పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడి



03

## దయచేసి నన్ను క్షమించండి

- హిందువులకు శ్రీముఖి విజ్ఞప్తి
- ఓ సినిమా వేడుకలో రామలక్ష్మణులను కల్పిత పాత్రలు అన్న శ్రీముఖి.. భగ్గుమన్న హిందూ సంఘాలు, భక్తులు
- పొరపాటున ఈ వ్యాఖ్యలు చేశానని క్షమించాలంటూ శ్రీముఖి వీడియో విడుదల



03

## గ్రూప్-3 ప్రాథమిక కీ విడుదల చేసిన టీజీపీఎస్సీ

**హైదరాబాద్, మహా :** గ్రూప్3 పరీక్షకు సంబంధించిన కీని టీజీపీఎస్సీ బుధవారం సాయంత్రం విడుదల చేసింది. అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ప్రాథమిక కీని ఉంచినట్లు టీజీపీఎస్సీ అధికారులు తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు గ్రూప్3 కీ అందుబాటులో ఉండనుంది. ఇక అభ్యంతరాలను ఆంగ్ల భాషలోనే తెలపాలని అధికారులు సూచించారు. నవంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్3 పరీక్షలను నిర్వహించారు.



## మద్యం ప్రియులకు షాక్

- తెలంగాణలో ఇక కింగ్ ఫిషర్ బీర్లు దొరకవ్
- ఏడుదకాల బీర్ల సరఫరాపై చేతులెత్తేసిన కంపెనీ

వివరాలు 2లో



# సర్కారు పనితీరు బాగుంది

## ఒక్క ఏడాది రైతులకు రూ.54 వేల కోట్ల చెల్లింపు సాహసం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను అభినందించిన కేసీ వేణుగోపాల్**

- క్షేత్రస్థాయిలో పదవుల భర్తీచేసి జోష్ నింపండి
- నెలాఖరులోగా మండల, పట్టణ స్థాయి పదవులు భర్తీ చేయండి
- కార్యకర్తల్లో జోష్ వచ్చేలా నియామకాలు చేపట్టండి
- అంబేద్కర్ విషయంలో అమిత్ షా వ్యాఖ్యలను ఎండగట్టండి
- నేతలకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచన
- త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం పిలుపు
- ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేరుస్తోంది- పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ వెన్నముక.. త్వరలో పదవుల పండుగ- పిఏసి ఛైర్మన్ శ్రీధర్ బాబు

**ఈనెలలో హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ, ఖర్గే**

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్న తీరు అభినందనీయమని, ఒక్క ఏడాదిలో రైతాంగానికి రూ.54వేల కోట్ల సాయం చేయడం గొప్ప విషయమని ఎఐసిసి ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను అభినందించారు. బుధవారం సాయంత్రం గాంధీభవన్ లో ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ అధ్యక్షతన జరిగిన పిఏసి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ పనితీరును, ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తాజాగా మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేసి మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయం చెప్పారు.

మిగతా 2లో

## జీడీపీ 6.4 శాతమే!

2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం.. గత నాలుగేండ్లలో ఇదే కనిష్ట స్థాయి..

వివరాలు 7లో




## కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా

**కేటీఆర్ న్యాయవాదిని ప్రశ్నించిన న్యాయస్థానం**

- విచారణ గదిలోకి నిందితుడితో న్యాయవాదిని కలిసి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదు
- లైబ్రరీలో కూర్చుని విచారణ చూసేందుకు అనుమతి
- కేటీఆర్‌కు హైకోర్టులో రిలీఫ్.. లాయర్‌ను ఏసీబీ ఆఫీసుకు తీసుకెళ్లేందుకు అనుమతి
- కానీ విచారణ ప్రక్రియలో జోక్యం చేసుకోకూడదని ఆదేశం
- హైకోర్టులో అవినాష్ రెడ్డి కేసు చర్చ

**హైదరాబాద్, మహా:** న్యాయవాది సమక్షంలోనే ఏసీబీ విచారణకు హాజరవ్వాలని పట్టుదలగా ఉన్న కేటీఆర్ ఆ మేరకు హైకోర్టు నుంచి కొంత మేర రిలీఫ్ పొందారు. ఆయనతో పాటు ఏసీబీ కోర్టుకు లాయర్ ను తీసుకు వెళ్లవచ్చని హైకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే విచారణను దూరం నుంచి చూడటానికి మాత్రమే అవకాశం ఉంటుంది ... విచారణ ప్రక్రియలో జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేసింది. లైబ్రరి విండో నుంచి విచారణ చూడొచ్చని ఏసీబీ అధికారులు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2లో





## రాష్ట్రంలో త్రీడీ పాలన నడుస్తోంది

**రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**

02

## ఇందిరమ్మ ఇళ్లకు సూపర్ చెక్

### తిరిగి దరఖాస్తుల పరిశీలన

**4.02 లక్షల దరఖాస్తులను తిరిగి పరిశీలించనున్న హౌసింగ్ శాఖ అధికారులు**

**లబ్దిదారుల ఎంపికకు సర్కారు జాగ్రత్తలు.. నెలాఖరులోగా ఫైనల్**

**హైదరాబాద్, మహా:** ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేలో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగాయా? యాప్‌లో ప్రజాపాలన అప్లికేషన్ల వివరాలనే నమోదు చేస్తున్నారా? అర్జీదారుల ప్రయోజనాల కోసం సర్వేయర్లు ఏమైనా తప్పుడు సమాచారాన్ని ఎంటర్ చేశారా? అనే అంశాలపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయిలో 'సూపర్ చెక్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**సూపర్‌చెక్ తో అక్రమాలకు చెక్**

ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80,54,554 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు, పురపాలికల్లో వార్డు అధికారులతోపాటు కొన్ని చోట్ల ఇతర సిబ్బందిని యాప్ సర్వే కోసం సర్కారు ఎంపిక చేసింది. వీరు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సర్వే చేపడుతున్నారు.



మిగతా 2లో

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 78,820 |
| 22 క్యారెట్ | 72,250 |
| సిల్వర్ (కేజీ) | 92,500 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ | 79,148.89 |
| నిఫ్టీ | 23,688.95 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 4.8 | 144 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 4.8 | 144 |
| రిటైల్ గుడ్డు ధర | 5.09 | 152.64 |

### ఈరోజు చికెన్ ధరలు

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర | 180 | 220 | 230 |
| హోల్ సేల్ ధర | 160 | 200 | 210 |



## తిరుపతిలో పెనువిషాదం

**వైకుంఠ ద్వార దర్శన టికెట్ల జారీలో అపశృతి**

ఐదుగురు మహిళా భక్తులు సహా ఆరుగురు మృతి

పీఎం మోదీ, సీఎంలు చంద్రబాబు, రేవంత్ దిగ్భ్రాంతి

**తిరుపతి, మహా:** వైకుంఠ ఏకాదశికి ముందు తిరుపతిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. వైకుంఠద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద రద్దీ పెరిగి జరిగిన తోపులాటలలో ఇప్పటివరకు ఆరుగురు చనిపోయారు. తిరుపతిలోని విష్ణునివాసంతో పాటు బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద తోపులాట జరిగింది.

మిగతా 2లో




## ఆరోగ్యశ్రీపై నీలినీడలు

**జనవరి 10 నుంచి సేవలు బంద్**

ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన ఆస్పత్రులు

రూ.వెయ్యి కోట్ల బకాయిలున్నాయంటున్న నెట్‌వర్క్ ఆస్పత్రులు

రూ.400 కోట్లె బకాయిలంటున్న ప్రభుత్వం

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపివేయడానికి నిర్ణయం తీసుకున్నట్టు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వెల్లడించాయి. గత ఏడాది కాలంగా పెండింగ్ బకాయిలు చెల్లించడం లేదని పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేస్తామని నెట్వర్క్ ఆసుపత్రులు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ సిఈఓ కు ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని పంపించినట్లు నెట్ వర్క్ ఆస్పత్రులు తెలిపాయి.

వివరాలు 2లో




# ఆరోగ్యశ్రీపై నీలినీడలు

## జనవరి 10 నుంచి సేవలు బంద్

**ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన ఆస్పత్రులు**

**రూ.వెయ్యి కోట్ల బకాయిలున్నాయంటున్న నెట్‌వర్క్ ఆస్పత్రులు**


**రూ.400 కోట్లె బకాయిలంటున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపివేయడానికి నిర్ణయం తీసుకున్నట్టు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వెల్లడించాయి. గత ఏడాది కాలంగా పెండింగ్ బకాయిలు చెల్లించడం లేదని పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేస్తామని నెట్వర్క్ ఆసుపత్రులు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ సిఈఓ కు ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని పంపించినట్లు నెట్ వర్క్ ఆస్పత్రులు తెలిపాయి. ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ లో మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీమ్, జర్నలిస్టు హెల్త్ స్కీం లలోను ప్రభుత్వం భారీగా బకాయిలు ఉందని వారు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1000 కోట్లకు పైగానే బకాయిలు ఉన్నాయని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ప్రైవేట్ ఆస్పత్రులు వెల్లడించాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 నెలల బకాయిలు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఆ బకాయిలు మరింత పెరిగాయని చెబుతున్నారు. 672 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని ఇక ఇప్పటి వరకు మొత్తం 1000 కోట్ల రూపాయలకు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సి ఉందని వారు చెబుతున్నారు.

అయితే ప్రభుత్వం గత ఏడాది కాలంలోనే నెట్వర్క్ ఆసుపత్రులకు దాదాపు 820 కోట్లను విడుదల చేసినట్లుగా అధికారులు చెబుతున్నారు. గతంలో ఉన్న పెండింగ్ బకాయిలతో పాటు కొత్త బిల్లులు కూడా క్లియర్ చేశామని ప్రభుత్వం అంటోంది. ఇక ప్రస్తుతం ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలు 400 కోట్ల రూపాయలకు మించి ఉండవని అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. ఏదేమైనప్పటికీ ప్రభుత్వానికి ప్రైవేటు ఆసుపత్రులకు మధ్య ఆరోగ్య శ్రీ బకాయిల విషయంలో చర్చ జరిగి ఒక నిర్ణయానికి రాకపోతే జనవరి 10వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నెట్వర్క్ ఆసుపత్రులలో నిలిచిపోనున్నాయి. ఇదే జరిగితే ఆరోగ్య శ్రీ సేవలు పొందే నిరుపేదలు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

# కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా





(మొదటి పేజీ తరువాయి)
దీనికి హైకోర్టు అంగీకారం తెలిపింది. విచారణలో అభ్యంతరాలు ఉంటే కేటీఆర్ మరోసారి హైకోర్టుకు రావొచ్చని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కేటీఆర్ తరుపు న్యాయవాది చేసిన వాదనలు వింటూ.. విచారణ గదిలోకి నిందితుడితో న్యాయవాదిని కలిసి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా అని న్యాయస్థానం ప్రశ్నించింది.

### న్యాయవాదిని అనుమతించాలని వాదన

కేటీఆర్‌తో న్యాయవాదిని అనుమతించాలని అడ్వకేట్ ప్రభాకర్ రావు వాదించారు. గతంలోనూ లాయర్ అనుమతికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందని ..వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి విచారణ సందర్భంగా ఇదే హైకోర్టు న్యాయవాదికి అనుమతి ఇచ్చిందని వాదించారు. అయితే న్యాయవాది సమక్షంలో విచారణకు అనుమతి ఇవ్వలేదని.. ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్న విషయాన్ని న్యాయస్థానం ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి సీబీఐ కేసులో తాము ఇచ్చిన ఆర్డర్ కాపీ చదివారా అని హైకోర్టు ప్రశ్నించింది. న్యాయవాదిని అనుమతించిన పలు సుప్రీం కోర్టు తీర్పులను కేటీఆర్ తరపు న్యాయవాది ప్రస్తావించగా.. న్యాయవాదిని విచారణ సందర్భంలో అనుమతి ఇవ్వని పలు తీర్పులను ఏఏజీ రజనీకాంత్ రెడ్డి ప్రస్తావించారు. ఏసీబీ విచారణ సమయంలో కనిపించేంత దూరంలో న్యాయవాది కనిపించేలా విచారణ గదులు ఉన్నాయా అని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. లైబ్రరీలో కూర్చోవచ్చని ఏసీబీ తరపు లాయర్ చెప్పారు. దాంతో విచారణ ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేస్తూ లైబ్రరీలో కూర్చుని విచారణ చూసేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. విచారణ గదిలోకి నిందితుడితో న్యాయవాదిని కలిసి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ధర్మాసనం తేల్చిచెప్పింది. కేటీఆర్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించరు కదా అని న్యాయస్థానం ప్రశ్నించింది.

## ఇదీ కేటీఆర్ వాదన

**తమ పార్టీ నేత పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టు చేసినప్పుడు పోలీసులు తప్పడు స్టేట్ మెంట్ రాసుకున్నారని అలా తన విషయంలోనూ రాసుకుంటారని..అందుకే లాయర్ సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. అది తన రాజ్యాంగపరమైన హక్కు అంటున్నారు. అందుకే ఇటీవల ఆయన ఏసీబీ ఆఫీసు వరకూ వెళ్లినా లాయర్ ను అనుమతించలేదని తిరిగి వచ్చేశారు. దీంతో ఏసీపీ 9వ తేదీన మళ్లీ విచారణకు రావాలని.. ఈ సారి కూడా ఎలాంటి లాయర్లను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. ఈ కారణంగా కేటీఆర్ విచారణకు ముందు రోజు.. హైకోర్టును ఆశ్రయించి విచారణను లాయర్ చూసే అవకాశం పొందారు. ఈ కేసు విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అక్కడ న్యాయపోరాటం చేస్తూనే విచారణకు హాజరవ్వాలని నిర్ణయించుకున్నారు.**

# సర్కారు పనితీరు బాగుంది

(మొదటి పేజీ తరువాయి)
పాతబస్తీలో కొత్త నిర్మించిన ఫ్లైఓవర్ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టామని, జనవరి 26 రైతు భరోసా ఇస్తున్నామని, రైతు కూలీలకు యేడాది 12 వేలు అందిస్తున్నామన్నారు. ఒక్క ఏడాదిలో రైతాంగానికి రూ.54వేల కోట్లు అందజేసిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. కొత్త రేషన్ కార్డ్ లు ఇవ్వబోతున్నామని, ఏడాది లో 55143 ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రూ.500 కే సిలిండర్ ఇస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 4000 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పనితీరు బాగుందని, ఎన్నో భారీ కార్యక్రమాలు విజయవంతంగా అమలుచేశారని కేసీ వేణుగోపాల్ ప్రశంసించారు.

### బిజెపి విధానాలపై కఠినంగా వ్యవహరించాలి

బిజెపి విధానాలపై కఠినంగా వ్యవహరించాలని, రాబోయే నాలుగేళ్ళు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కార్యాచరణ తీసుకోవాలని కేసీ వేణగోపాల్ ఈ సందర్భంగా నేతలకు సూచించారు. రాజ్యాంగాన్ని, డాక్టర్ అంబేద్కర్ ను అగౌరవపరుస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా దారుణంగా వ్యవహరిస్తున్నారని, వీటిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు కమిటీలు కిందివరకు పూర్తిచేయాలని, పార్టీకి ప్రభుత్వానికి మధ్య పూర్తి సమన్వయం ఉండాలని, మండల, పట్టణ కమిటీలు ఏర్పాటుచేసుకుని ముందుకు నడవాలన్నారు. వివిధ ఆర్గనైజేషన్స్ కు సంబంధించి, కార్పోరేషన్ నియామకాలను కూడా త్వరితగతిన చేపట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన క్షేత్రస్థాయి, నియోజకవర్గ , జిల్లా స్థాయి నాయకులకు.. వివిధ హోదాల్లో స్థానం కల్పించాలని, అతి త్వరలో రాష్ట్రంలో వివిధ కార్పోరేషన్స్, నియామకాలు కూడా పూర్తిచేయాలని సూచించారు.




### కార్యకర్తలే వెన్నముక

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నముక అని, కార్యకర్తలకు మార్కెట్ కమిటీల నియామకాలు జరుగుతున్నాయని, దేవాదాయ శాఖకు సంబంధించిన కమిటీలు జరుగుతున్నాయని పిఏసి ఛైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సమావేశ అనంతరం మీడియాకు వివరించారు. క్షేత్రస్థాయి కమిటీల నిర్మాణం వీలైనంత త్వరగా జరుగుతుందన్నారు. అందరికీ రావాలనే ఆశ తప్పు కాదని, కానీ పదవులు పార్టీ అవసరాల రీత్యా భర్తీచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల పార్టీ అని, ప్రభుత్వ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు.

### హైదరాబాద్ కు రాహుల్, ఖర్గే

ఈ నెలలో సంవిదాన్ బచావో ర్యాలీ ఉంటుందని, ర్యాలీలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పాల్గొంటారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. రెండున్నరగంటల పాటు సమావేశం జరిగిందని, ప్రభుత్వం ప్రజలకు ఇంకా దగ్గర కావాలని కేసీ సూచించారన్నారు. నెలలో ఒక సారి పిఏసి మీటింగ్ సమావేశం జరగాలని కేసి సూచించారని, కొత్త కమిటీ ఏర్పడే వరకు పాతకమిటీనే ఉంటుందన్నారు. నెలలో ఒక సారి మంత్రి జిల్లా లో ప్రజా దర్బార్ నిర్వహించాలని కేసీ సూచించారని తెలిపారు. సమావేశంలో ఉత్తమ్, మధుయాష్కీ గౌడ్, వీహెచ్, మంత్రులు తదితరులు పాల్గొన్నారు.




## మద్యం ప్రియులకు షాక్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలో మద్యం ప్రియులకు షాక్ తగిలింది. ఎందుకంటే తెలంగాణకు బీర్ల సరఫరా యునైటెడ్ బ్రూవరీస్ నిలిపివేసింది. దీంతో రాష్ట్రానికి ఏడు రకాలైన బీర్ల సరఫరా నిలిచిపోనుంది. గత ఐదేళ్లుగా ధరలు పెంచలేదని, అందువల్లే సరఫరా నిలిపివేస్తున్నట్లు యూనైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. పెరిగిన ఉత్పత్తి వ్యయానికి తగ్గట్లుగా ధరలు పెంచకపోవడం వల్ల సంస్థకు భారీగా నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ పేర్కొంది. అందువల్ల సరఫరా నిలిపివేశామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని యునైటెడ్ బ్రూవరీస్ సెబీకి పంపిన లేఖలో స్పష్టం చేసింది. మరీ దీనిపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయాలు తెలియాల్సి ఉంది. యూబీఎల్తో సంప్రదింపులు జరిపుతారా? లేక కొత్త సరఫరా సంస్థలను రాష్ట్రానికి తీసుకు వస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు కింగ్ఫిషర్ ప్రియులు ఈ నిర్ణయంతో ఆందోళన చెందుతున్నారు.

# తిరుపతిలో పెనువిషాదం

## వైకుంఠ ద్వార దర్శన టికెట్ల జారీలో అపశృతి

**ఐదుగురు మహిళా భక్తులు సహా ఆరుగురు మృతి**

**పీఎం మోదీ, సీఎంలు చంద్రబాబు, రేవంత్ దిగ్భ్రాంతి**



(మొదటి పేజీ తరువాయి)
రెండు చోట్ల తోపులాటలో పదుల సంఖ్యలో గాయపడ్డారు. వీరిని తిరుపతిలోని రుయా, స్విమ్స్ ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రుయాలో నలుగురు, స్విమ్స్ ఆస్పత్రిలో ఇద్దరు భక్తులు చనిపోయారు. మొత్తం ఐదుగురు మహిళా భక్తులు సహా ఆరుగురు మృతి చెందారు. మృతులలో ఒకరిని తమిళనాడు సేలంకు చెందిన మహిళగా గుర్తించారు.

**వరుసగా మూడు చోట్ల తోపులాటలు**

విష్ణునివాసం, బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్‌తో పాటు, సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద కూడా తోపులాట జరిగింది. ఇక్కడ పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10,11, 12 తేదీల్లో వైకుంఠద్వార సర్వ దర్శనం కోసం, టోకెన్ల జారీని టీటీడీ రేపు ఉదయం నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. రోజుకు 40 వేల చొప్పున 3 రోజుల్లో లక్షా 20వేల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఉదయం 5 గంటల నుంచి టోకెన్లు జారీ చేస్తామని టీటీడీ ప్రకటించగా, ఇవాళ సాయంత్రం నుంచే భక్తులు బారులు తీరారు. రద్దీ ఎక్కువ కావడంతో తోపులాటకు దారితీసింది. భక్తులు ఇంత భారీ సంఖ్యలో వస్తారని అధికారులు కూడా ఊహించలేకపోయారు.

**వెంటనే టోకెన్ల జారీ ప్రారంభం**

వైకుంఠ ఏకాదశి కోసం తిరుపతిలోని 9 ప్రాంతాల్లో 90 కౌంటర్ల ద్వారా సర్వదర్శన టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. రేపు ఉదయం 5 గంటల నుంచి టోకెన్ల జారీ ప్రారంభించాల్సి ఉండగా రద్దీ నేపథ్యంలో వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు. భక్తులు భారీగా తరలిరావడంతో టోకెన్ల జారీ ప్రారంభించామని టీటీడీ ఈవో తెలిపారు.

**పీఎం, సీఎంల దిగ్భ్రాంతి :**

ఘటనపై పీఎం మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులను అడిగి పరిస్థితి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా అపశృతి చోటు చేసుకున్నది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట జరిగి నలుగురు భక్తులు మృతి చెందారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వరస్వామి క్షేత్రమైన తిరుమలలో ఈ నెల 10 నుంచి వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. అయితే, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు కల్పించడం సాధ్యం కాదని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

**తిరుపతిలో ఏర్పాట్లపై భక్తుల ఆగ్రహం...**

తిరుపతిలో టికెట్ కౌంటర్ల వద్ద ఎలాంటి బందోబస్తు లేకుండా భక్తులను ఒకేసారి క్యూలైన్లలోకి వదలడంతో ఈ తొక్కిసలాట జరిగింది. పాలన వ్యవస్థ నిర్వహణ లోపంతో పాటు పోలీసులే దీనికి కారణం భక్తులు



# రాష్ట్రంలో త్రీడీ పాలన నడుస్తోంది

## రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో త్రీడీ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. త్రీడీ అంటే డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లో గెలిచిన తర్వాత నిజాయితీగా.. ఆ రాష్ట్ర ప్రజల మీద ప్రేమతో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు నెలకు రూ. 2500 ఇస్తున్నారు. అదే రేవంత్ ప్రభుత్వం.. మోసం చేస్తోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదు. తెలంగాణలో 90 లక్షల మంది ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 చొప్పున ఇస్తున్నట్లు ఢిల్లీలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోసపు మాటలు చెబుతున్నారు అని కేటీఆర్ తెలిపారు. రెండోది విధ్వంసం.. హైడ్రా బాధితుల ఇబ్బంది ముందు మనది ఏం ఇబ్బంది. లగచర్ల రైతుల ఇబ్బంది ముందు మనది ఏం ఇబ్బంది. 40 రోజుల పాటు గిరిజన రైతులను జైల్లో పెట్టారు. 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ తరుణంలో మనకు ఇబ్బంది ఏం కాదు. కేసులు అనేవి ఇష్యూనే కాదు. జనవరి 8 ఇవాళ. ఇంకా 350 రోజులు మన ముందు ఉన్నవి. రైతుభరోసా విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గడపగడపకు వెళ్లి చెప్పాలి. రూ. 17500 బాకీ గురించి చెప్పాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క పైసా కూడా రైతుబంధు కింద ఇవ్వలేదు. కౌలు రైతులు అని పదేపదే కలవరించిండు.. 22 లక్షల మంది కౌలు రైతులకు ఉత్తరం రాస్తున్నా.. వారిని ఆదుకుంటా అన్నావ్.. వీటన్నింటిని మీరు నిలదీయాలి అని బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, నేతలు మధుసూధనాచారి. కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు సూపర్ చెక్

## తిరిగి దరఖాస్తుల పరిశీలన

**4.02 లక్షల దరఖాస్తులను తిరిగి పరిశీలించనున్న హౌసింగ్ శాఖ అధికారులు**

**లబ్ధిదారుల ఎంపికకు సర్కారు జాగ్రత్తలు.. నెలాఖరులోగా ఫైనల్**

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటి వరకు 68,57,216 దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి సర్వేయర్లు యాప్ ద్వారా వివరాలను సేకరించారు. సర్వే పూర్తయినటువంటి వాటిలో సూపర్ చెక్ పేరుతో ఐదు శాతం(4.02 లక్షలు) దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆ శాఖ పీడీ(ప్రాజెక్ట్ డైరెక్టర్), గ్రామాల్లో ఎంపీడీవో(మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్), పురపాలికల్లో కమిషనర్ల లాగిన్‌కు పంపిస్తున్నారు. వీరు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సర్వేయర్లు యాప్‌లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయో? లేదో? అనే అంశాన్ని మరోసారి పరిశీలిస్తారు. ఎక్కడైనా తప్పుడు వివరాలు నమోదు చేసినట్లుగా తేలితే సర్వేయర్లపై చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.

**సంక్రాంతి తర్వాత గ్రామసభలు**

జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) మినహాయిస్తే రాష్ట్రంలో ప్రజాపాలనలో మొత్తం 69,83,895 అప్లికేషన్ వచ్చాయి. వీటిలో65,22,849( 93శాతం) దరఖాస్తులకు సంబంధించి యాప్ సర్వే పూర్తయ్యింది. సంక్రాంతిలోపు 32 జిల్లాల్లో ఈ సర్వే పూర్తి కానుంది.



జీహెచ్ఎంసీలో మాత్రం మరింత సమయం పట్టే అవకాశముంది. సర్వే పూర్తయిన జిల్లాల్లో సాధ్యమైనంత వేగంగా 'సూపర్ చెక్' పూర్తిచేయాలని అధికారులు యోచిస్తున్నారు.

**నెలాఖరులోగా లబ్ధిదారుల జాబితా**

ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి జాబితాను రూపొందించే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలను చేస్తున్నారు. ఇందులోనే అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఉండనుంది. ఇందిరమ్మ కమిటీలు ఈ లబ్ధిదారుల ఎంపికలో ముఖ్య పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే ఇందిరమ్మ కమిటీలను ఉమ్మడి జిల్లాలక ఇన్‌ఛార్జి మంత్రులు ఆమోదించారు. ఎక్కడైనా కమిటీలు ఏర్పాటు కాకపోతే ఈ వారం రోజుల్లో పూర్తి చేయడానికి అధికారులు సమయాత్తమవుతున్నారు.

# తిరుపతిలో భక్తుల మృతి బాధాకరం

## గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలి

## మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్, మహా:** ఏపీలోని తిరుపతిలో తొక్కిసలాట జరిగి భక్తులు మృతిచెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'తిరుపతి ఘటన దురదృష్టకరం. ఇప్పటివరకు ఉన్న ప్రాథమిక సమాచారం మేరకు ఆరుగురు భక్తులు మరణించినట్లు తెలుస్తోంది. మృతిచెందిన భక్తుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు జాగ్రతలు పాటించాలి' అంటూ హరీశ్ రావు పేర్కొన్నారు.

# బీజేపీ దళిత కార్యకర్త నందురాజ్ నివాసానికి బండి సంజయ్

## ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**కాంగ్రెస్ ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందంటూ ఆగ్రహం**

**బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలెవరూ బయట తిరగలేరని హెచ్చరిక**



**హైదరాబాద్, మహా :** అధికారంలో ఉన్నామన్న అహంకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలు, కార్యకర్తలపై దాడులను ప్రోత్సహిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపై జరిపిన దాడిలో గాయపడ్డ దళిత మోర్చ కార్యకర్త నందుకుమార్ ను ఆయన నివాసంలో పరామర్శించారు. పాతబస్తీలో బహదూర్ పురాలోని నందు ఇంటికి వెళ్లిన బండి సంజయ్ ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. తలకు గాయం కావడంతో చికిత్స తీసుకున్నట్లు నందు వివరించారు. ఈ సందర్భంగా దాడి ఘటన పూర్వాపరాలను కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. నందురాజ్ త్వరగా కోలువాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, 'రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు బరితెగించి దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఇనుప రాడ్లు, రాళ్లు, గుడ్లు, కర్రలతో బిజెపి కార్యకర్తలపై దాడి చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. నిన్న జరిగిన ఘటనను చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లు కన్పిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై బీజేపీ ఎప్పటి కప్పుడు నిలదీస్తుంటే ఓర్వలేక ఈ దాడులు చేయించినట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వాలు ప్రజల రక్షణ కోసం పనిచేయాలి కానీ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగమే ఇటువంటి దాడులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల కోసం, దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలున్న పార్టీ బీజేపీ అనీ కాంగ్రెస్ మూకల దాడులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. మా కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. మా కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ పునాదులుండవని మరోసారి హెచ్చరించారు. అసలు కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని గుర్తుంచుకుంటే మంచిదని, కాంగ్రెస్ నేతల దాడులకు, బెదిరింపులకు బీజేపీ లొంగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని, ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని పేర్కొన్నారు.

# జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

## బీజేపీపై ధ్వజమెత్తిన విపక్షాలు!




**ఢిల్లీ:** జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం 39 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేయగా, ఈ కమిటీ తొలి సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీలో జమిలి బిల్లును దేశ ప్రయోజనాలకు సంబంధించినది అని బీజేపీ సభ్యులు ప్రతిపాదించగా, ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే అవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మొత్తం 39మంది ఎంపీలతో ఈ జేపీసీని ఏర్పాటు చేసింది. బీజేపీ ఎంపీ, జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి ఆధ్వర్యంలో ఈ సమావేశం ప్రారంభమైంది. చట్టం, న్యాయమంత్రిత్వశాఖ అధికారులు చట్టాలకు సంబంధించిన నిబంధనలను ప్యానల్ సభ్యులకు తెలియజేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ భేటీలో కాంగ్రెస్ నుంచి ప్రియాంకగాంధీ , శివసేనకు చెందిన శ్రీకాంత్ ఏక్‌నాథ్ శిందే, టీఎంసీ నుంచి కల్యాణ్ బెనర్జీతో సహా అన్ని ప్రధాన పార్టీల సభ్యులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నందున జేపీసీ పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో ఏర్పాటైన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేయనుంది. దీనిలో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది ఉంటారని ప్రభుత్వం నిర్ణయించింది.

# రోజూ పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగుతుంటారు. ఆయుర్వేద పరంగా చూస్తే కుంకుమ పువ్వు అనేక లాభాలను అందిస్తుంది. కనుకనే గర్భిణీలకు కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగమని చెబుతుంటారు. అయితే వాస్తవానికి కుంకుమ పువ్వు కలిపిన పాలను కేవలం గర్భిణీలే కాదు, ఎవరైనా సేవించవచ్చు. కుంకుమ పువ్వు గొప్ప ఔషధంగా పనిచేస్తుంది. అందువల్ల దీన్ని కలిపిన పాలను తాగితే ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కుంకుమ పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కుంకుమ పువ్వును పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే రోజూ రాత్రి కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

### గాఢ నిద్ర పడుతుంది..

కుంకుమ పువ్వులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇందులో క్రోసిన్‌తోపాటు సఫ్రనాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చు. రోగాలు రాకుండా శరీరాన్ని రక్షించుకోవచ్చు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.



మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగితే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.

### గ్యాస్ సమస్యకు పరిష్కారం..

చాలా మంది భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని వాపోతుంటారు. అయితే ఇందుకు కుంకుమ పువ్వు పాలను చక్కని పరిష్కారంగా చెప్పవచ్చు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. రోజూ రాత్రి పూట కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది

### ఎముకల ఆరోగ్యానికి..

పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే కుంకుమ పువ్వులోనూ క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. అందువల్ల రెండింటినీ కలిపిన మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు రోజూ కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే త్వరగా కోలుకోవచ్చు. ఈ పాలను సేవించడం వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. చలికాలంలో సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. కానీ కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగితే ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. గొంతు, ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం కరిగిపోతుంది. ఇలా కుంకుమ పువ్వును రోజూ పాలలో కలిపి తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# బీర్ల ధరలను 33 శాతం పెంచాలని యూబీ కోరుతోంది

## ఏకపక్షంగా పెంచే ప్రసక్తేలేదు : మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

మద్యం ధరలు పెంచితే భారం పడుతుందన్న మంత్రి


పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడి

నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

బీర్ల ధరలు రాష్ట్రంలోనే తక్కువగా ఉన్నాయి... అలాగే ఉండేలా చూస్తామన్న మంత్రి



**హైదరాబాద్, మహా :** బీర్ల ధరలను 33.1 శాతం పెంచాలని యునైటెడ్ బ్రూవరీస్ యూబీ కోరుతోందని, ధరలు అంతలా పెంచితే మద్యం కొనుగోలు చేసే వారిపై పెద్ద మొత్తంలో భారం పడుతుందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్యం ధరల పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేసి నివేదిక కోరినట్లు చెప్పారు. ఆ నివేదిక వచ్చాక ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి వెళ్లిందని, వాటికి నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీని చెల్లిస్తున్నట్లు చెప్పారు. మరో రూ.40 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇందులో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి రూ.2,500 కోట్లు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వీటిలో రూ.1,139 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. యూబీ బీర్లకు సంబంధించి రాష్ట్రంలో 14 లక్షల కేసుల స్టాక్ ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో బీర్ల ధరలు తక్కువగా ఉన్నాయని, మన వద్ద ఎప్పుడూ ధరలు తక్కువే ఉండేలా చూస్తామన్నారు. కర్ణాటకలో బీరు రూ.190, ఆంధ్రప్రదేశ్‌లో రూ.180 ఉండగా, తమిళనాడు, తెలంగాణలలోనే రూ.150గా ఉందన్నారు. ధరలు పెంచాలన్న యూబీ ఒత్తిడికి తలొగ్గేది లేదన్నారు.



## దయచేసి నన్ను క్షమించండి

**: హిందువులకు శ్రీముఖి విజ్ఞప్తి**

**మహా:** హిందువులకు ప్రముఖ యాంకర్ శ్రీముఖి క్షమాపణలు చెప్పారు. ఇటీవల ఓ సినిమా వేడుకలో రామలక్ష్మణులను కల్పిత పాత్రలు అంటూ వ్యాఖ్యానించారు. దీంతో హిందూ సంఘాలు, భక్తులు ఆమెపై భగ్గుమన్నారు. దీంతో ఆమె క్షమాపణలు చెప్పారు. తాను పొరపాటున రామలక్ష్మణులను కల్పిత పాత్రలు అంటూ వ్యాఖ్యానించానని క్షమాపణలు కోరుతూ వీడియోను విడుదల చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

## మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, మహా :** కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే, చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామన్నారు.

**2024లో 1.80 లక్షల మంది మృతి**


రోడ్డు భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గడ్కరీ తెలిపారు. 2024 సంవత్సరంలో దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 1.80 లక్షల మంది చనిపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. వీటిలో 30 వేల మరణాలు కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరిగాయని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారిలో దాదాపు 66 శాతం మంది 18 నుంచి 34 ఏళ్లలోపు యువతే ఉన్నారని చెప్పారు.

**10వేల మంది పిల్లలు కూడా**

విద్యాసంస్థల పరిసరాల్లో సరైన ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్ లేకపోవడం వల్ల గతేడాది దాదాపు 10 వేల మంది పిల్లలు రోడ్డు ప్రమాదాల బారినపడ్డారన్నారని నితిన్ గడ్కరీ తెలిపారు. అందుకే ఆటోరిక్షాలు, విద్యాసంస్థల మినీ బస్సుల పర్యవేక్షణ కోసం నియమాలను అమల్లోకి తేవాల్సి వచ్చిందని గడ్కరీ తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా శాఖ మంత్రులతో దిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశమయ్యారు. రోడ్డు రవాణా సంబంధిత పాలసీలపై వారితో కేంద్ర మంత్రి చర్చించారు. ఆ వెంటనే రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స స్కీంను ఆయన ప్రకటించడం గమనార్హం.

# కేటీఆర్‌కు మరిన్ని చిక్కులు

## ఓఆర్ఆర్ టోల్ టెండర్లలో అక్రమాలపై ఏసీబీకి మరో ఫిర్యాదు



**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి కేటీఆర్‌కు కష్టాలు కొనసాగుతున్నాయి. ఫార్ములా ఈరేసు కేసు ఓ వైపు సాగుతుండగానే, బుధవారం ఎసిబికి మరో ఫిర్యాదు అందింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఓఆర్ఆర్ టోల్ అక్రమాలపై ఏసీబీకి ఫిర్యాదు వెల్లువెత్తున్నాయి. దీనిపై నిగ్గు తేల్చాలంటూ లేటెస్ట్‌గా బీసీ పొలిటికల్ జేఏసీ.. ఏసీబీతోపాటు సీఎం, సీఎస్, ఈడీలకు పిర్యాదు చేసింది. టోల్ లీజ్‌పై క్విడ్ ప్రోకో జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దాదాపు 7,300 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించింది. ఓఆర్ఆర్ చుట్టూ మెయింటెనెన్స్ ఖర్చు ఎక్కువగా ఉన్న ప్రాంతమంతా హెచ్ఎండీఏ చేస్తోందన్నారు బీసీ పొలిటికల్ జేఏసీ యుగంధర్. ఆదాయం వచ్చే ప్రాంతాన్ని వేరే కంపెనీలకు ఇచ్చారని అన్నారు. ఐఆర్బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు 2023 ఏప్రిల్ నుండి 30 ఏళ్ళ పాటు లీజ్ ఇచ్చారని చెబుతున్నారు. రోడ్డు వరకు కంపెనీకి అప్పగించారని, గ్రీనరీ సర్వీసు రోడ్డు హెచ్ఎండీఏ నిర్వహిస్తోందన్నారు. ఆ కంపెనీ 25 కోట్ల విలువ చేసే ఎలక్టోరల్ బాండ్స్ బీఆర్ఎస్ పార్టీ కు ఇచ్చిందన్నారు. లీజుకు తీసుకున్న కంపెనీలో వాహనదారుల నుంచి ఫిర్యాదు తీవ్రమయ్యాయని చెప్పారు. ఈ లీజును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హెచ్ఎండీఏ నిధులపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపి, నిధులు దుర్వినియోగంలో అధికారుల పాత్ర పై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేటీఆర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. కైటెక్స్ గార్మెన్స్ సంస్థకు వరంగల్‌లో యూనిట్ మొదలుపెట్టినప్పుడు ఆ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చిందన్నారు. ఆ సంస్థకు హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డిలో భూ కెటాయింపులు జరిగాయన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. ఈ వ్యవహారాలకు సంబంధించి వివరాలు మొత్తం అధికారులకు అందజేశామన్నారు.

# కేటీఆర్ ఆదేశాలతోనే ఏసీబీ విచారణలో అరవింద్ కుమార్

## అరవింద్ కుమార్ ఆదేశాలతోనే ఈడి విచారణలో బిఎల్ఎన్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** ఫార్ములా ఈ కార్ రేసులో ఈ రోజు ఏసీబీ విచారణకు ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరయ్యారు. ఆయనను ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం విచారించింది. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుపై ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక అసలు ఉద్దేశం ఏంటని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఎవరి ఒత్తిడితో నగదు బదిలీ చేశారని అడిగినట్లు తెలుస్తోంది. నగదు బదిలీకి ఆర్‌బిఐ అనుమతి ఉందా అని ఎసిబి అడిగినట్లు తెలుస్తోంది. కేటీఆర్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేశాని ఏసీబీ విచారణలో అరవింద్ కుమార్ స్పష్టం చేసినట్లు సమాచారం. కేబినెట్ అనుమతి లేకుండా ఎందుకు రిలీజ్ చేశారని ఏసీబీ అధికారుల ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. గ్రీన్‌కో స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలడానికి కారణం ఏంటని కూడా అడిగినట్లు సమాచారం. అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేసింది. అరవింద్ కుమార్ చెప్పిన సమాధానాల ఆధారంగా కేటీఆర్ ను విచారించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈడి హెచ్ ఎండిఏ అధికారి బిఎల్ఎన్ రెడ్డిని ఆరుగంటలు ప్రశ్నించగా, ఆర్వింద్ కుమార్ ఆదేశాలతోనే బదిలీచేసినట్లు పేర్కొన్నారు. దీంతో కేటీఆర్ చుట్టూ పకడ్బందీగా ఉచ్చు బిగిసినట్లు కనబడుతోంది.


వస్తోంది..
సరికొత్తగా...
విభిన్న శీర్షికలు... సంచలన కథనాలు...
EPAPER.MAHAADAILY.COM
మహా పత్రిక
దమ్మున్న వార్తల వేదిక
రంగు పూసుకున్న పత్రిక కాదు.. రాజీలేని పత్రిక
FOLLOW: @MAHAADAILY

# పేద విద్యార్థికి ఆర్థిక సాయం

**విజయనగరం, మహా:** జిల్లాలోని మెరకముడిదాం మండలం ఎంగదబవలస గ్రామం (ఎం. రావివలస) కు చెందిన తుమరాడ దీపికకు విశాఖపట్నం మల్కాపురంలో గల సెంటు ఆనమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో సీటు వచ్చింది. అయితే, సెంట్ ఆనమ్స్ కాలేజీలో చదువుకోవడానికి ఫీజు కట్టడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో బుధవారం చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)ను ఆర్థిక సహాయం కోరగా వెంటనే ఆమె స్పందించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితం వస్తుందన్నారు. ఆడపిల్ల ఇంటికి వెలుగని, అందువలన ఆ దిశగా ఆలోచించి చదువుకోవాలన్నారు. మెరిట్ విద్యార్థులకు సహాయం చేసేందుకు తమ సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రతిభను ప్రోత్సహించడమే తమ సంస్థ ధ్యేయమని సిరి సహస్ర చెప్పారు.



# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది

## : విశాఖ సభలో ప్రధాని మోదీ

**ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి**

**ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ**

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.



# త్వరితగతిన రోడ్ల మరమ్మతు పనులు

**మొదటి విడతలో 296 కిలోమీటర్ల మేర పూర్తి**


**జిల్లా కలెక్టర్ అంబేద్కర్**



**విజయనగరం, మహా:** పల్లె పండుగలో భాగంగా గుంతలు లేని రహదారులే లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన రోడ్ల మరమ్మతు పనులు 296 కిలోమీటర్ల మేర పూర్తి అయ్యాయని కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రోడ్ల మరమ్మతు పనులపై రహదారులు, భవనాల శాఖ అధికారులతో కలెక్టర్ తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 884 కిలోమీటర్ల మేర రహదారుల మరమ్మతులకు 176 పనులను ప్రతిపాదించడం జరిగిందని చెప్పారు. వీటిలో మొదటి విడత 296 కిలోమీటర్ల మేర సుమారు రూ.10.54 కోట్ల ఖర్చుతో చేపట్టిన 68 పనులు గురువారం నాటికి పూర్తి అవుతాయిని చెప్పారు. ఇవన్నీ అనుకున్న లక్ష్యం మేరకు సంక్రాంతి పండుగ నాటికి సిద్ధమయ్యాయని తెలిపారు. రెండో విడత క్రింద రూ.13కోట్లతో 588 కిలోమీటర్ల మరమ్మతు కోసం 108 పనులు ప్రారంభించగా, ఇప్పటివరకు సుమారు 106 కిలోమీటర్ల మేర పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీచైతన్య కాలేజీలో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**కృష్ణా జిల్లా:** తాడిగడప శ్రీచైతన్య కళాశాలలో విద్యార్థిని మృతి చెందింది. పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ గ్రామానికి చెందిన రామిశెట్టి గంగా భువనేశ్వరి.. నీట్‌లో కోచింగ్ తీసుకుంటోంది. కామినేని ఆసుపత్రికి విద్యార్థిని మృతదేహన్ని తరలించారు. కాగా, తమ కుమార్తె మృతిపై విద్యార్థిని తల్లి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు, కుమార్తె మృతి విషయం తెలుసుకున్న తండ్రికి గుండెపోటుకు గురయ్యారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విద్యార్థి తల్లి గోవింద లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమార్తెకు ఎటువంటి ఆనారోగ్య సమస్యలు లేవని.. నిన్న రాత్రి కూడా తనతో ఫోన్‌లో మాట్లాడిందన్నారు. గత రాత్రి తన కుమార్తెకు తలనొప్పి వస్తే అర్ధరాత్రి ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పారు. ఇప్పుడు చనిపోయింది అంటున్నారు. తలనొప్పి వస్తే ప్రాణం పోతుందా?. ఇప్పుడు నిర్లక్ష్యంగా శవాన్ని తీసుకువెళ్లమంటున్నారు'' అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన విషయం ఎందుకు దాచారు?. చనిపోయిందని ఆలస్యంగా ఎందుకు తెలిపారు?'' అంటూ ఆమె ప్రశ్నించారు.



## శ్రీశైలంలో స్వచ్ఛ పారిశుద్ధ్య కార్యక్రమం పాల్గొన్న

# దేవస్థానం సిబ్బంది



**ఏపీ:** స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్ర పరిధిలో బుధవారం పారిశుధ్య స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం స్వచ్ఛ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అయితే, ఈ కార్యక్రమం సందర్భంగా క్షేత్రాన్ని మొత్తం ఆరు జోన్లు, 11 సెక్టార్లుగా, 66 ప్రాంతాలుగా విభజించారు. పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించారు. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన రహదారులతో పాటు మాడవీధులు, గంగాధర మండపం నుంచి తూర్పు వైపున నంది ఆలయం వరకు, దక్షిణం వైపున అలంకారేశ్వరయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. విరాళాల సేకరణ కేంద్రం ప్రాంగణం, దర్శనం క్యూకాంప్లెక్స్, సీఆర్వో కార్యాలయం, అన్నిప్రసాద వితరణ భవనం పరిసరాలు, దేవస్థానం వైద్యశాలతో పాటు గంగా, గౌరీ, మల్లికార్జున, గణేశసదన్ పరిసరాలను శుభ్రం చేశారు. వీటితోపాటు టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, పంచమఠాల పరిసరాలు,మల్లమ్మ కన్నీరు పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, పాతాళగంగ పాతమెట్ల మార్గం, ఆర్టీసీ బస్టాండు, పాతాళగంగమెట్లమార్గం, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, పాలధార పంచదార మొదలగు మొత్తం 66 చోట్ల పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫస్టియర్‌లో నో ఎగ్జామ్స్

**ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం**

**ఏపీ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ బోర్డు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఇంటర్ ఫస్టియర్‌లో పరీక్షలు ఉండబోవంటూ ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలను తొలగిస్తున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. ఇక మీదట బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహిస్తుందని వివరించారు. ఈ అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 202526 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సైతం దోహదం పడుతుందన్నారు. విద్యార్థులపై ఒత్తిడి తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# సంక్రాంతికి 7,200 ప్రత్యేక బస్సులు

**సాధారణ ఛార్జీలే వర్తింపు**




సంక్రాంతి పండుగ సందర్భంగా 7,200 ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. వాటిలో సంక్రాంతి పండుగకు ముందు ఈ నెల 8 నుంచి 13 వరకు 3,900 బస్సు సర్వీసులు, పండుగ తర్వాత ఈ నెల 16 నుంచి 20 వరకు 3,300 బస్సు సర్వీసులను నడపనుంది. రోజువారి తిరిగే బస్సు సర్వీసులకు అదనంగా ఈ సంక్రాంతి స్పెషల్ బస్సులను నడుపుతారు. పండుగకు ముందు 3,900 ప్రత్యేక బస్సు సర్వీసుల్లో అత్యధికంగా 2,153 సర్వీసులు హైదరాబాద్ నుంచే నడుస్తాయి. బెంగళూరు నుంచి 375, చెన్నై నుంచి 42, విజయవాడ నుంచి 300, విశాఖ నుంచి 250, రాజమహేంద్రవరం నుంచి 230, తిరుపతి నుంచి 50, ఇతర ముఖ్య ప్రాంతాల నుంచి 500 బస్సు సర్వీసులను నడుపుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసినట్టుగానే సాధారణ చార్జీలతోనే ఈ స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఒకేసారి రానూపోనూ టికెట్ కొనుగోలు చేసినవారికి 10 శాతం రాయితీ ప్రకటించినట్టు ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 149, 0866-2570005 కాల్ సెంటర్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ఈ నెలాఖరు నుంచి పర్యటన స్టార్ట్

**ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్కా**

**కార్యకర్తల సమావేశంలో జగన్**

**ఏపీ:** మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు జరిగింది ఒక లెక్కా ..ఇకపై జరిగేది మరో లెక్కా అంటూ కార్యకర్తల్లో అంటూ జగన్ ధైర్యం నింపారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానంటూ ఆయన హామీ ఇచ్చారు. బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటు పరిధిలో విడిది చేసి, ప్రతీరోజు రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటానన్నారు. మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదన్నారు. రాజకీయాల్లో ఉండే నాయకులకు విశ్వసనీయత, వ్యక్తిత్వం ఉండాలన్నారు. అలాంటి వారికే ప్రజల్లో విలువ ఉంటుందని పేర్కొన్నారు.

# తెలుగు మాట్లాడని వారికి ఓటేయొద్దు

**తెలుగులో పాలించని ప్రభుత్వాలను ఇంటికి పంపాలి**

**ఇంగ్లిష్ భాష వాడుతూ తెలుగు భాషను దిగజారుస్తున్నారు**

**వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు**

**ఏపీ:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగులో మాట్లాడని వారికి ఓటేయొద్దని ఆయన పేర్కొన్నారు. తెలుగులో పాలించని ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని గోదావరి గ్లోబల్ వర్సిటీ వేదికగా జరుగుతున్న రెండవ ప్రపంచ మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంబంధించినదే కాదన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని, సినిమా సంభాషణలు కూడా తెలుగులో ఉండాలన్నారు. ఆంగ్లంలో మాట్లాడకపోతే నామోషీ అనే భావన సరికాదన్నారు. అమ్మ భాషను మరిచిపోతే అమ్మను కూడా మరిచిపోయినట్టేనని అన్నారు. ఇంగ్లిష్ భాష వాడుతూ తెలుగు భాషను దిగజారుస్తున్నారంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి తెలుగు మాట్లాడుతున్నారని, కానీ, మన భాషను మనం ఎందుకు మాట్లాడలేకపోతున్నామని వెంకయ్య నాయుడు ప్రశ్నించారు.



# ఏపీజీబీ తరలింపు ఆలోచనను ఉపసంహరించుకోవాలి

- **లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తాం**
- **ఈ నెల 12న జరిగే సదస్సును జయప్రదం చేయండి**
- **రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి**

**కడప, మహా:** కడపలో ఉన్న ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని ఇతర ప్రాంతాలకు తరలింపు ఆలోచనను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం కడపలోని ఏపీజీబీ కార్యాలయం ఎదుట ప్రజలు, ఖాతాదారులతో ఏపీజీబీ తరలింపుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కాలమంతా రాయలసీమకు కేటాయించిన, అప్పటికే ఉన్న, సంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసి రాయలసీమ ప్రాంతాన్ని ఎడారిగాను, స్మశానంగాను మార్చారని విమర్శించారు. చంద్రబాబు అభివృద్ధి చేసిన ప్రాంతాలు ఏవీ ఇప్పుడు మనకు చెందలేదని, ఇప్పుడు రాయలసీమ, కడపలో ఉన్న అరకోరా సంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. ఇప్పుడు అన్ని సంస్థలను అమరావతికి తరలించి ఆ ప్రాంతం అభివృద్ధి చెందిన తరువాత తెలంగాణ విడిపోయినట్టు, కోస్తా విడిపోతే రాయలసీమ పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాయలసీమకు కేటాయించబడిన సంస్థలన్నీ ఇతర ప్రాంతాలకు తరలించకపోవడం వల్ల రాయలసీమలో సరైన విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి పరిశ్రమలు, తాగు సాగునీటి ప్రాజెక్టులు మొదలైనవి లేవని, జబ్బు చేస్తే బాగు చేసుకోవడానికి తెలంగాణ, కర్ణాటక, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లే దౌర్భాగ్యం రాయలసీమలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న ఏ సంస్థలను తరలించుకపోవద్దంటూ ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలా కాకుండా తరలించాలని చూస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. జగన్ రాయలసీమ అభివృద్ధి మరిచారని, అందుకే మీ పట్టం కట్టవలసి వచ్చిందని, ఇప్పుడు మీరు కూడా రాయలసీమను విస్మరిస్తే ప్రజలు ఎటువంటి తీర్పు ఇస్తారో ఆలోచించుకోవాలన్నారు. ఈనెల 12 తేదీ ఐఎంఏ హాల్ నందు పెద్ద ఎత్తున సెమినార్ నిర్వహిస్తున్నామని, ఇందులో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి శైలజా నాథ్, తులసిరెడ్డి, ఎమ్మెల్సీలు, సీపీఐ, సీపీఎం, ఆర్ సీపీ నాయకులు పాల్గొననునున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ధరామయ్య, ఆర్ సీపీ నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు, మడగలం ప్రసాద్, తస్లీమ్, లోకేష్ రెడ్డి మునిరెడ్డి రవి, వెంకటేష్, ఖాసీం, ప్రతాపరెడ్డి, శంకరయ్య, చాంద్ బేగం, సోనీ బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో రెండు రోజులుగా అరుదైన నాగు పాము తిష్ఠ

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శివకేశవాలయాల మధ్యలో ఉన్న శ్రీకాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయంలో నాగు పాములు హల్‌చల్ చేశాయి. గత రెండు రోజులుగా రెండు విష్ణు పాదాలు ఉన్న గోధుమ త్రాచు తిష్ట వేసింది. రెండు రోజులుగా ఆలయం లోపల శివలింగం చుట్టూ తిరగడం చూసి ఆలయ అర్చకులు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఈ విషయం తెలిసిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన దర్శనం చేసుకుంటున్నారు. అయితే రెండు రోజులైనా బయటకు రాకపోవడంతో దేవుడికి నైవేద్యం పెట్టడానికి పూజారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయంల నుండి నాగు పాము వెళ్ళకపోవడంతో ఆలయ కమిటీ రాజమండ్రికి చెందిన ప్రముఖ స్నేక్ క్యాచర్ రాజమండ్రి మాధవ్ కు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన స్నేక్ క్యాచర్ సుమారు రెండు గంటల శ్రమించి, చాకచక్యంగా పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారని ఆలయ కమిటీ చైర్మెన్ చింతా సూర్య చంద్ర రావు తెలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



## ఇచ్చోడలో సేవా ఫౌండేషన్ ప్రారంభం




**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ పట్టణంలోని సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ తనసేవలను విస్తృత పరిచే లక్ష్యంతో ఇచ్చోడలోనూ తమ శాఖను ప్రారంభించి నూతన కమిటీని ప్రకటించింది. అధ్యక్షునిగా ఎక్బాల్ పటేల్, ఉపాధ్యక్షునిగా అబు తలహా, ప్రధాన కార్య దర్శిగా సద్దాం హుస్సేన్, సంయుక్త కార్యదర్శిగా షేక్ సాజిద్, కోశాధికారిగా అర్షద్ అలీని, న్యాయ సలహాదారునిగా అబుల్ మతీన్, ప్రచార కార్య దర్శిగా షేక్ బషీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి ఎంపికపై ఆదిలాబాదు సేవ ఫౌండేషన్ అధ్యక్షులు ఖాజా సిరాజుద్దీన్, సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను ఆదిలాబాద్ టీం శాలువాతో సత్కరించారు. అనంతరం గౌరవ సలహాదారు షఫీక్ అథర్ మాట్లాడుతూ... మానవ సేవ మాధవ సేవ అని నినదిస్తూ సేవ చేయడంలో యువత ఎప్పుడూ ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పించి ప్రజల హక్కులు వారి దగ్గరకి చేరే విధంగా చూడాలని కోరారు.

## ఆర్టీసీ డిపోలో రక్త దాన శిబిరం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, మహా:** ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఆర్టీసీ బస్ డిపోలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం సోలోమన్, డీఎం కల్పన, ఆర్టీసీ సిబ్బంది, రిమ్స్ బ్లడ్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీసీ డిపోకు చెందిన పలువురు సిబ్బంది స్వచ్ఛదంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ముఖ్యంగా ఈ కార్యక్రమం ఉద్దేశం ఎవరికైనా యాక్సిడెంట్లు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితిలో బ్లడ్ అవసరం ఉన్నవారికి అందజేయడం కోసమేనని స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంకుల్లో బ్లడ్ నిల్వ ఉంటే తక్షణమే పేషెంట్ ప్రాణాలు కాపాడినవారమవుతామన్నారు. అదేవిధంగా జిల్లాలోని డ్రైవర్లకు కౌన్సిలింగ్, ఫ్యామిలీ కౌన్సిలింగ్, వాహన జాగ్రత్తలు, ట్రాఫిక్ రూల్స్ సంబంధించిన వాటిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మన జీవితంలో రోడ్డు భద్రత ముఖ్యమైన అంశమని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించడం, బైకు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతనే డ్రైవింగ్ చేయాలన్నారు. ఇవే విషయాలను పాఠశాలల పిల్లలకు తెలియజేయాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి పాఠశాలలో అసెంబ్లీ జరిగేటప్పుడు రోజుకొక విషయంపై అవగాహన కల్పించాలన్నారు.

## నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయండి

### కలెక్టర్, డీపీఓలకు ఆదివాసీల వినతి



ఆదిలాబాద్, మహా: ఉమ్మడి బోథ్ మండలంలోని పార్డీబి గ్రామపంచాయతీలోని ఆదివాసీ గ్రామాలైన టివిటి పల్లె, పరుపుల పల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా, పార్డీకె గ్రామపంచాయతీలోని మామిడి గూడా, గొల్లాపూర్ గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న ఆధ్వర్యంలో ఆదివాసీలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలతలను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఆదివాసీ గూడాలలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి, ఆచార వ్యవహారాలు, సంస్కృతిని కాపాడటానికి, పారిశుద్ధ్యం, పాలనలో భాగస్వామ్యం కొరకు మరో 200 నూతన గ్రామపంచాయతీలు ఏర్పడనున్న నేపథ్యంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డీపీఓ, ఎంపీడీవోలకు నూతన గ్రామ పంచాయతీల ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రం లాలు రామ్, దత్తు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మేఘా మార్కు చూపిస్తా

### వనపర్తిని మోడల్ గా మారుస్తా.. జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి:** నియోజకవర్గ అభివృద్ధిలో మేఘా మార్కు చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. తన జన్మదినం సందర్భంగా మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానంటూ హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదంటూ ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 600 కోట్లకు పైగా అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ప్రభుత్వ ఆఫీసులకు సొంత భవనాలను నిర్మిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.




## రేవంత్ రెడ్డి.. రివేంజ్ రెడ్డి

### బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణలో కేటీఆర్

**మహా, హైదరాబాద్:** రేవంత్ రెడ్డి.. రివేంజ్ రెడ్డి అని ప్రజలు అనుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర 2025 డైరీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇప్పుడున్న కేసు లొట్టపీసు కేసని, రేవంత్ లొట్టపీసు ముఖ్యమంత్రి అని విమర్శించారు. తనపై పెట్టిన కేసుల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, ప్రజా సమస్యలపై కార్యకర్తలు కొట్లాడాలన్నారు.

## మాండగడలో కాంగ్రెస్‌లోకి చేరికలు

### కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరిన గ్రామస్తులు

### కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్, మహా:** కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ లేనంత పటిష్టంగా తయారవుతోంది. నిత్యం చేరికలతో పార్టీలో ఫుల్ జోష్ కనిపిస్తోంది. బుధవారం సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా జైనథ్ మాండగడలో పర్యటించిన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నాయకత్వానికి జైకొడుతూ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కంది శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరగడమే కాకుండా ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి చేరుతున్నారని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. తామందరి లక్ష్యం ఒక్కటేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ బంపర్ మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. పాత, కొత్త బేధం లేకుండా అంతా కలిసి కట్టుగా పార్టీ కోసం కలసి పని చేస్తామని తెలిపారు. అందరూ కూడా అదే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీనివాస్, గ్రామ నాయకులు నర్ర విట్టల్, ముక్కెర సంతోష్, విలాస్ రెడ్డి, అల్లూరి నవీన్ రెడ్డి, అడ్డి రూకేష్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, సింగి రెడ్డి రామ్ రెడ్డి, ఎల్మ రామ్ రెడ్డి, బూర్ల శంకరయ్య, అల్చెట్టి నాగన్న,ఎం.ఏ షకీల్,దేరా కృష్ణ రెడ్డి,ఇందూర్ వామన్,నాయిడి ప్రకాష్,పెంటపర్తి ఆశన్న,అంజాద్ తదితరులు పాల్గొన్నారు

# కందికి ఎమ్మెల్సీ

# వెడ్మ బొజ్జుకు డీసీసీ?

### ఆదిలాబాద్ పాలిటిక్స్‌లో కొత్త ట్విస్ట్

### పీసీసీ చీఫ్ మహేష్ పర్యటనలో గుట్టు

### ఆదిలాబాద్‌పై హైకమాండ్ ప్లాన్

### ఆదిలాబాద్.. హైదరాబాద్‌పై స్పెషల్ ఫోకస్




**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ హైకమాండ్ ఆపరేషన్ ఆదిలాబాద్ పై ఫోకస్ పెట్టిందా? తాజాగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదిలాబాద్ పర్యటన వెనుక మతలబు ఏంటి? ఆదిలాబాద్ లో ఏం జరగబోతోంది? దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రిపోర్ట్ తెప్పించుకున్న కాంగ్రెస్ హైకమాండ్ ప్రస్తుతం పార్టీపరంగా బలపడాల్సిన అవసరమున్న ప్రాంతాలను గుర్తించింది. ఇదే క్రమంలో ఎవరికి అవకాశమిస్తే.. పార్టీకి మేలు జరిగి భవిష్యత్ ఎన్నికలకు ఉపకరిస్తుందన్న అంశాలపై స్పష్టమైన అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. వచ్చే నెలలో షెడ్యూల్ విడుదల కానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కంది శ్రీనివాసరెడ్డి పేరును హైకమాండ్ పరిశీలిస్తోంది. ఇటీవల అసెంబ్లీకి వచ్చి ముఖ్యమంత్రిని కలవడం వెనుక దీనికి సంబంధించి అభిప్రాయం తీసుకున్నారనే ప్రచారముంది. మరోవైపు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇంత బిజీలోనూ ఆదిలాబాద్ పట్టణంలో మకాం వేయడం వెనుక కందికి ఎమ్మెల్సీపై కీలక నేతల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలిసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సూచనమేరకు వెనుకపడ్డ, బలోపేతానికి అవకాశమున్న ప్రాంతాలపై ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. కందికి ఎమ్మెల్సీ ఇచ్చి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు జిల్లా కాంగ్రెస్ పగ్గాలు ఇచ్చే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇద్దరు కీలకనేతలు ఆదిలాబాద్ లో మకాం వేసి కంది సేవలు, సామర్థ్యంపై అంచనాకొచ్చారు.

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ముఖ్య నేతలకు పదవులపై హైకమాండ్ మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో హైదరాబాద్ కు సంబంధించిన ప్రణాళికపైనా కేసీ వేణుగోపాల్ ఆదేశాలతో వర్కవుట్ జరుగుతోంది. ప్రభుత్వ ఇంటెలిజెన్స్, సునిల్ కనుగోలు టీం సర్వేలు, హైకమాండ్ సర్వేలతో.. ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కందికి ఎమ్మెల్సీ ఇవ్వాలని, మరోవైపు ఆదివాసీ జిల్లాలో పట్టుకోసం వెడ్మబొజ్జును ప్రోత్సహించాలని హైకమాండ్ నిర్ణయానికొచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ పగ్గాలు అప్పగించాలన్న వ్యూహంతో హైకమాండ్ ఉంది.



### పథకాల ప్రచారం కీలకం

ప్రభుత్వ పథకాలను కిందివరకు తీసుకెళ్ళేలా, రానున్న ఎన్నికలలో ఫలితాలు తీసుకొచ్చేలా హైకమాండ్ పకడ్బందీ వ్యూహాన్ని రచిస్తోంది. ఈ క్రమంలోనే యువనేతలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా దీర్ఘకాలం పార్టీని కాపాడుకోవొచ్చని, విస్తరించుకోవొచ్చన్న భావనలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ కు 30వేల ఓట్లు అధికంగా సాధించడం, తాజా సర్వేలలో జిల్లాలో టాప్ లో ఉండడం కూడా అధిష్టానం పరిశీలనకు కారణమని భావిస్తున్నారు. ఇప్పటికే ఓ ఎమ్మెల్సీని పార్టీ అధిష్టానం అద్దంకి దయాకర్ కు ఖరారుచేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డిని ఎంపికచేసింది. మైనారిటీల కోటాలో షబ్బీర్ అలీ పేరును పరిశీలిస్తోంది. మొత్తంగా రానున్న రోజుల్లో పార్టీలో జోష్ తెచ్చే ప్రణాళికలు అధిష్టానం రూపొందిస్తోంది. హైదరాబాద్ లో కేసీ వేణుగోపాల్ నిర్వహించిన పిఏసి సమావేశం కూడా అత్యంత కీలకంగా మారింది. తాజా పరిస్థితులపై ఆయన నివేదికలు తీసుకున్నట్లు తెలుస్తోంది.



## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**నిర్మల్, మహా:** విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సీఐ నవీన్ కుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితో పాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ కోసం

### డీసీసీ అధ్యక్షుడికి వినతి



**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండల కేంద్రంలో నూతన వాటర్ ట్యాంక్ మంజూరు చేసేలా కృషి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతమున్న 90 వేల లీటర్ల సామర్థం గల వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. నూతన వాటర్ ట్యాంకు మంజూరు చేయాలని విన్నవించారు. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, గ్రామస్తులు రజనీకాంత్, రవి, అజయ్, కిరణ్ కుమార్, రాజశేఖర్, సుమలత, రమేష్ తదితరులున్నారు.

## గంగ దర్వాజ పుస్తకావిష్కరణ



ఆదిలాబాద్, మహా: నిర్మల్ ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మానస సాహితీ సేవా సంస్థ డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ తుమ్మల దేవరావు సేకరించిన పురాతన వస్తు ప్రదర్శన స్టాల్ లో డాక్టర్ సంపత్ కుమార్ రెడ్డి రచించిన గంగ దర్వాజ తెలంగాణ సంస్కృతి మురిపాల ముచ్చట్లు పుస్తకాన్ని తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగైపోతున్న తరుణంలో ఇక్కడి జీవన విధానాలను తన పుస్తకంలో ప్రతిబింబింప చేశారని హన్మంతు అన్నారు. చక్కటి తెలంగాణ భాష నుడికారాలతో పుస్తకాన్ని రాశారంటూ రచయితను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, డాక్టర్ తుమ్మల దేవరావు, యువ కవి పోలీస్ భీమేష్, అబ్బిడి రాజేశ్వర్ రెడ్డి, దొంతుల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఆడే గజేందర్



**ఆదిలాబాద్, మహా:** పల్లెల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం నేరడిగొండ మండలంలోని గాజిలి గ్రామంలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణలోని అన్ని పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో పేద ప్రజలకు 5 లక్షల రూపాయలతో త్వరలోనే ఇంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ఎంజీ విండ్సార్ ధర పెంపు




**హైదరాబాద్, జనవరి 7 :** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎంజీ తన ఈవీ మాడల్ విండ్సార్ ధరను పెంచింది. మూడు రకాల్లో లభించనున్న ఈ మాడల్ ధరను రూ.50 వేలు పెంచుతూ మంగళ వారం నిర్ణయం తీసుకున్నది. దీంతో ఈ కారు ధర రూ.13.99 లక్షల నుంచి రూ.15.99 లక్షల మధ్య లోకి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.13.49 లక్షల నుంచి రూ.15.49 లక్షల మధ్యలో లభించేది.

# మళ్లీ ముకేశే రారాజు

**95 బిలియన్ డాలర్ల సంపదతో దేశీయ శ్రీమంతుడు.. ఫోర్బ్స్ మ్యాగజైన్ తాజా నివేదికలో వెల్లడి**

**న్యూఢిల్లీ, జనవరి 7 :** దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీ హవా కొనసాగుతున్నది. దేశీయ శ్రీమంతుల జాబితాలో ముకేశ్ అంబానీ తన తొలిస్థానాన్ని పదిలం చేసుకున్నారు. 2025కిగాను ఫోర్బ్స్ మాగ్యజైన్ విడుదల చేసిన జాబితాలో 95.4 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో తొలి స్థానంలో నిలిచారని పేర్కొంది. ఆ తర్వాతి స్థానంలో 62.3 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ నిలువగా, 42.1 బిలియన్ డాలర్ల సంపదతో శివ్ నాడర్ మూడో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది బిలియనీర్లు ఉన్న దేశాల్లో మూడో స్థానంలో ఉన్న భారత్‌లో ప్రతియేటా వీరి సంఖ్య పెరుగుతున్నట్లు విశ్లేషించింది. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుండటం ఇందుకు కారణమని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో 271 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో 84 మంది కొత్తగా చేరారు. తొలి పదిమంది జాబితాలో కేవలం ఒకేఒక్కరు మహిళ సావిత్రి జిందాల్ స్థానం దక్కించుకున్నారు.





- 2024లో ప్రపంచవ్యాప్తంగా టాప్50 సంపన్న వర్గాలు ఉన్న నగరాల జాబితాలో ముంబై, ఢిల్లీకి చోటు లభించింది.
- ఆసియాలో సంపన్నవర్గాల రాజధానిగా వెలుగొందుతున్న బీజింగ్‌ను ముంబై అధిగమించింది.
- గతేడాదిలో 100 మంది బిలియనీర్ల సంపద 300 బిలియన్ డాలర్ల నుంచి 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది.
- దేశీయ రిటైల్ కింగ్ డీమార్ట్ యజమాని రాధాకిషన్ దమాని 31.5 బిలియన్ డాలర్లతో టాప్10 జాబితాలో చోటు సంపాదించుకున్నారు.

# మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

**బెంగళూరు, జనవరి 7:** మైక్రోసాఫ్ట్..భారత్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సును విస్తరించడానికి 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇవ్వనున్నట్లు బెంగళూరులో జరుగుతున్న కార్యక్రమంలో వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడులతో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతమివ్వనున్నదన్న ఆయన..ఎప్పటిలోగా పెట్టుబడులు పెడుతారనే విషయాన్ని స్పష్టంచేయలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్..అజూరు బ్రాండ్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు అందిస్తున్నది. భారత్‌లో భవిష్యత్తులో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఉంటుందని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. దేశవ్యాప్తంగా వరల్డ్‌క్లాస్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి సంస్థ సిద్ధంగా ఉన్నదని, దీంతో పరిశోధన రంగం పూర్తిగా మారిపోతున్నదని చెప్పారు.

# భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్



టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 (OnePlus 13)ను సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీ+ అమోలెడ్ స్క్రీన్ (1440 x 3168 పిక్సెల్స్) కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ LYT808 main, 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది.

వన్‌ప్లస్ 13 ఫోన్ 12GB RAM + 256GB స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,999, 16GB + 512GB స్టోరేజ్ మోడల్ ధర రూ.76,999గా నిర్ణయించారు. ఇక 24GB RAM + 1TB ధర రూ.89,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ (Amazon) సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ.5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ.7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

# జీడీపీ 6.4 శాతమే!

**2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం.. గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..**




**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశ ఆర్థిక రంగానికి బీటలు పడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమో దు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితంకానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 202021లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

**ముందస్తు అంచనా ఇదే తొలిసారి..**

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024 25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 202324లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది.


## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# హత్య జరిగిన 17 ఏళ్ల తర్వాత సజీవంగా వ్యక్తి..



**లక్నో:** హత్య జరిగిన 17 ఏళ్ల తర్వాత ఒక వ్యక్తి సజీవంగా కనిపించాడు. అయితే అతడ్ని హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న నలుగురు జైలుకెళ్లారు. (Man Found Alive After Murder) అతడు బతికే ఉన్నట్లు తెలుసుకుని పోలీసులు, జైలుకు వెళ్లిన బాధితులు షాక్ అయ్యారు. బీహార్‌లోని డియోరియాకు చెందిన నాథుని పాల్ 2009లో అదృశ్యమయ్యాడు. బంధువు కుటుంబం అతడి భూమిని లాక్కొని హత్య చేసినట్లు మేనమామ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బంధువు కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి, అతడి సోదరులపై హత్య కేసు నమోదు చేశారు. నలుగురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కొంత కాలం తర్వాత వారు బెయిల్‌పై విడుదలయ్యారు. నిందితుల్లో పెద్ద వ్యక్తి మరణించాడు. కాగా, జనవరి 6న ఝాన్సీ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి కనిపించాడు. అతడ్ని 50 ఏళ్ల నాథుని పాల్‌గా గుర్తించారు. 17 ఏళ్ల కిందట ఆ వ్యక్తి హత్యకు గురైనట్లుగా బీహార్ పోలీస్ రికార్డుల్లో నమోదైనట్లు తెలుసుకున్నారు. ఆరు నెలలుగా ఝాన్సీలోని గ్రామంలో నివసిస్తున్న అతడ్ని బీహార్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు 17 ఏళ్ల కిందట హత్యకు గురైనట్లుగా భావించిన నాథుని పాల్ సజీవంగా తిరిగి రావడం చూసి బీహార్ పోలీసులతోపాటు జైలుకెళ్లిన బాధితులు షాక్ అయ్యారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ఒకరు మరణించగా ముగ్గురు ఇంకా ఆ హత్య కేసును ఎదుర్కొంటున్నారు. ఆ ముగ్గురు సోదరులు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చారు.

# తక్కువ తెలివి ఉంటే మహిళకు తల్లయ్యే హక్కు లేదా..? : బాంబే హైకోర్టు



తన కుమార్తెకు తెలివి తక్కువగా ఉన్నదని, కాబట్టి ఆమెకు గర్భస్రావం చేయించేందుకు అనుమతి ఇవ్వాలని ఓ తండ్రి వేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా తెలివి తక్కువగా ఉన్నంత మాత్రాన మహిళలకు తల్లయ్యే హక్కు లేదా..? అని ప్రశ్నించింది. తెలివి తక్కువగా ఉన్న మహిళలు పిల్లలను కనకూడదని చెప్పడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించింది. వివరాల్లోకి వెళ్తే.. ఓ 27 ఏళ్ల గర్భిణి తండ్రి తన కుమార్తె అబార్షన్ చేయించేందుకు అనుమతి ఇవ్వాలని బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. తన బిడ్డ తెలివి తక్కువదని, పైగా ఆమెకు పెళ్లి కాలేదని అందుకు కారణాలుగా చూపించాడు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఆర్‌వీ ఘూగే, జస్టిస్ రాజేశ్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. గర్భిణి మానసిక ఆరోగ్య పరిస్థితికి సంబంధించి ముంబైలోని జేజే ఆస్పత్రిలో మెడికల్ బోర్డు సమక్షంలో పరీక్షలు చేయించాలని, జనవరి 8 నాటికి సంబంధిత నివేదికను కోర్టుకు సమర్పించాలని ఇటీవల ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ఇవాళ మెడికల్ బోర్డు.. బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్‌కు నివేదికను సమర్పించింది. గర్భిణి మానసిక స్థితి సరిగానే ఉన్నదని, కాకపోతే ఆమె ఇంటెలిజెన్స్ స్థాయి 75 IQ తో సగటు ఇంటెలిజెన్స్ కంటే తక్కువగా ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం మహిళ గర్భంలో పిండం వయసు 21 వారాలని, గర్భస్రావం చేయడానికి వీలు పడుతుందని పేర్కొన్నది. మెడికల్ బోర్డు నివేదికను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. గర్భిణి మానసిక స్థితి సరిగానే ఉందని నిర్ధారణకు వచ్చింది. కేవలం ఆమె ఐక్యూ స్థాయిలు తక్కువగా ఉన్నాయని పేర్కొంది. ఐక్యూ తక్కువగా ఉందనే కారణంతో ఆమెకు తల్లయ్యే హక్కు లేదనడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించింది. తను గర్భం దాల్చడానికి కారణం ఎవరో కూడా ఆమె చెబుతున్నందున ఆమె తల్లిదండ్రులు అతడితో మాట్లాడి పెళ్లికి ఒప్పించాలని సూచించింది. గర్భిణి, ఆమె గర్భానికి కారణమైన వ్యక్తి ఇద్దరూ మేజర్లే కావడం, పైగా తాను ఇష్టపూర్వకంగానే అతడితో రిలేషన్‌లో ఉన్నానని గర్భిణి చెబుతున్నందున దాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టంచేసింది. నిందితుడు గర్భిణిని వివాహం చేసుకునేందుకు ఒప్పుకోకపోతే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. కేసు తదుపరి విచారణను జనవరి 13కు వాయిదా వేసింది.

# సినీ నటి హనీరోజ్‌కు లైంగిక వేధింపులు..

**కేరళలో ప్రముఖ వ్యాపారి అరెస్ట్**






సినిమా నటి హనీ రోజ్ ని లైంగికంగా వేధించిన కేసులో కేరళ కు చెందిన ప్రముఖ నగల వ్యాపారి బాబీ చెమ్మనూర్ అరెస్టయ్యారు. నటి ఫిర్యాదు అనంతరం కేరళ సర్కారు ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్.. బుధవారం మధ్యాహ్నం బాబీ చెమ్మనూర్‌ను కస్టడీలోకి తీసుకుంది.


హనీరోజ్ ఫిర్యాదు మేరకు కేరళ పోలీసులు ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఇవాళ వాయనాడ్‌లో ఆయనను అరెస్ట్ చేశారు. వ్యాపారి చెమ్మనూర్ అరెస్టుపై నటి హనీరోజ్ స్పందించారు. ఇది తనకు ఎంతో ప్రశాంతమైన రోజని అన్నారు. తాను ఈ విషయాన్ని సీఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లగానే వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. 2012లో వచ్చిన త్రివేండ్రమ్ లాడ్జి సినిమాతో మంచి గుర్తింపు సంపాదించిన హనీరోజ్.. ఇలాంటి మతిలేని మనుషుల గురించి తాను పెద్దగా పట్టించుకోనని, అయితే చెమ్మనూర్ మళ్లీమళ్లీ లైంగికంగా వేధించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. నాలుగు నెలల క్రితం ఆయన తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపారు. దాంతో తన కుటుంబం అంతా ఆవేదన చెందినదని చెప్పారు.

# భార్యను చంపి మృతదేహాన్ని దాచిన భర్త..

**ఆమె స్నేహితుడి హత్యకు ప్లాన్, పోలీసులు అరెస్ట్**




**న్యూఢిల్లీ:** ఒక వ్యక్తి అనుమానంతో భార్యను చంపాడు. శరీరాన్ని ముక్కలుగా నరికి పడేసేందుకు మృతదేహాన్ని దాచాడు. భార్య స్నేహితుడ్ని కూడా హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. అయితే దీనికి ముందే పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 26 ఏళ్ల దీపికా చౌహాన్ స్పాలో పనిచేస్తున్నది. ఆమె భర్త ధనరాజ్ బైక్ ట్యాక్సీ రైడర్. మద్యానికి బానిసైన అతడు తన సంపాదనను వ్యసనానికి ఖర్చు చేసేవాడు. దీంతో భార్య దీపిక తన సంపాదనతో ఇంటిని నడుతుపుతున్నది కాగా, భార్య స్నేహితుడితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని ధనరాజ్ అనుమానించాడు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 29న దీపికను హత్య చేశాడు. శరీరాన్ని ముక్కలుగా నరికి పడేసేందుకు మృతదేహాన్ని బెడ్ బాక్స్‌లో దాచాడు. ఆ తర్వాత అమృత్‌సర్ పారిపోయాడు. కొన్ని రోజుల తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చి భార్య స్నేహితుడ్ని కూడా హత్య చేయాలని ప్లాన్ చేశాడు. మరోవైపు హత్య జరిగిన ఐదు రోజుల తర్వాత జనవరి 3న జనక్‌పురిలోని ఇంటి నుంచి దీపిక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న భర్త ధనరాజ్ కోసం వెతికారు. మొబైల్ ఫోన్ స్విచాఫ్‌లో ఉండటంతో అతడు ఎక్కడ ఉన్నాడో అన్నది గుర్తించలేకపోయారు. అయితే యూపీఐ పేమెంట్ ద్వారా అతడి ఆచూకీని పోలీసులు పసిగట్టారు. భార్య స్నేహితుడ్ని హత్య చేసేందుకు అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన అతడ్ని మార్గమధ్యలో అరెస్ట్ చేశారు. అయితే నిందితుడికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని పోలీస్ అధికారి వెల్లడించారు.




# హెచ్‌ఎంపీవీ వైరస్..

**రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల స్క్రీనింగ్..!**

దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్‌ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటి వరకు ఒక్క హెచ్‌ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్‌ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.



# సెగలు పుట్టిస్తోన్న హైందవ టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో..

## బెల్లంకొండ శ్రీనివాస్ సాహస గాథ

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి BSS12. లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ మిస్టిక్ థ్రిల్లర్‌గా వస్తుంది. ఇటీవలే బెల్లంకొండ కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఒకటి విడుదల చేయగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోనువ విడుదల చేశారు. కొండలు, అటవీ ప్రాంతం విజువల్స్‌తో మొదలైంది ట్రైలర్. ఓ వైపు ఆలయంపై ఇంధనం చల్లుతున్న సన్నివేశాలు, గర్జిస్తున్న సింహం.. మరోవైపు బెల్లంకొండ బైక్‌పై వాటిని నియంత్రించేందుకు వస్తున్న విజువల్స్‌తో గూస్‌బంప్స్ తెప్పించేలా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దైవత్వంలో పాతుకుపోయిన, సాహసంతో కూడిన కథ అంటూ విడుదల చేసిన వీడియో నెట్టింటిని షేక్ చేస్తోంది.

ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం, బ్యాక్ గ్రౌండ్ మెయిన్ హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా..ఇప్పటికే లాంచ్ చేసిన సంయుక్తా మీనన్ స్టైలిష్, ట్రెండీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తోంది. ఈ మూవీకి దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నాడు.




### యష్ బర్త్‌డే స్పెషల్..

## యాక్షన్ ప్యాక్డ్‌గా టాక్సిక్ గ్లింప్స్

కేజీఎఫ్ చాప్టర్ 1, 2 సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకుని స్టార్ హీరోగా మారిపోయాడు కన్నడ నటుడు యష్. అయితే ఈ సినిమా తర్వాత యష్ టాక్సిక్ అనే క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించిన విషయం తెలిసిందే. 'ఎ ఫెయిరీ టెల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ఈ సినిమా ఉపశీర్షిక. నేషనల్ అవార్డు విన్నర్ మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేడు యష్(YAsh Birthday Peek) పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి స్పెషల్ గ్లింప్స్ వదిలారు మేకర్స్. టాక్సిక్ బర్త్‌డే పీక్ (Toxic Birthday Peek) అంటూ వదిలిన ఈ వీడియోలో యష్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. సిగార్ కాల్చుకుంటూ యష్ కాసినోలోకి రాయల్‌గా ఎంట్రీ ఇస్తూ ఉండడం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి. మరోవైపు ఈ సినిమాను కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు మేకర్స్.

# గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు ఏపీ హైకోర్టు బిగ్ షాక్

ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా...ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు సంబంధించిన మూవీటీమ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని...ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్‌లో కోరారు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది.





ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా.. ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉండనున్నాయి.



## ఆ సన్నివేశాలు తొలగించండి..

### కోర్టును ఆశ్రయించిన నటి రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా హాస్టల్ హుడుగారు బేకాగిద్దరే. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని ఫుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# చాంపియన్స్ ట్రోఫీలో కేఎల్ రాహుల్, షమీకి చోటు దక్కేనా..?



ఏడాది పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరగనున్నది. ఈ మెగా ఈవెంట్‌కు బీసీసీఐ రేపో మాపో జట్టును ప్రకటించనున్నది. జట్టును ప్రకటించేందుకు ఈ నెల 12 వరకు అవకాశం ఉన్నది. ఫామ్‌లో లేని కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ క్రికెటర్ విరాట్ వన్డే జట్టులో చోటు దక్కనున్నది. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ జట్టు ఎంపిక కోసం ముగ్గురు సీనియర్ ఆటగాళ్లపై చర్చించే అవకాశం ఉన్నది. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ మొదలవనున్న నేపథ్యంలో కేఎల్ రాహుల్, మహ్మద్ షమీ, జడేజాలను తీసుకుంటారా? లేదా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. చివరగా 2023లో జరిగిన ప్రపంచకప్ జట్టులో ముగ్గురికి వరల్డ్ కప్‌లో చోటు దక్కింది.

**షమీ, జడేజాలకు విశ్రాంతి..**

వరల్డ్ కప్ తర్వాత షమీ, జడేజాలకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. ఆ తర్వాత టీమిండియా కేవలం ఆరు వన్డేలు మాత్రమే ఆడింది. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం దక్షిణాఫ్రికా, శ్రీలంకతో జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో చోటు దక్కింది. శ్రీలంకతో సిరీస్‌లో రాహుల్‌ను మధ్యలోనే జట్టు నుంచి తప్పించింది. 2023 నవంబర్ 19న వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 107 బంతులు ఆడిన రాహుల్.. కేవలం 66 పరుగులు మాత్రమే చేయడమే ప్రధాన కారణం. ఇక యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ వన్డే జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలున్నాయి. టాప్ ఫోర్‌లో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌కు బెర్త్ దాదాపు ఖాయంగా కనిపిస్తుంది.

**వికెట్ కీపర్‌గా పంత్‌కే ఛాన్స్..**

చాంపియన్స్ ట్రోఫీలో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ వైపే సెలెక్టర్లు మొగ్గు చూపే అవకాశం ఉంది. రాహుల్ వికెట్ కీపింగ్ చేయకపోతే బ్యాట్స్‌మెన్‌గా జట్టులో స్థానం అనుమానమే. మరో వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో పరుగులు చేయడంలో విఫలమయ్యాడు. కోచ్ గౌతమ్ గంభీర్ సెలక్షన్ విషయాల్లో తనదైన శైలిని కొనసాగిస్తే.. సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌తో పాటు కుల్దీప్ యాదవ్ ఫిట్‌నెస్‌పై సెలెక్టర్లు కన్నేశారు. పూర్తిగా ఫిట్‌గా ఉన్నా.. విజయ్ హజారే ట్రోఫీలో ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేదు. కుల్దీప్‌ను పక్కన పెట్టాలని భావిస్తే.. రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తిలో ఒకరికి అవకాశం దక్కే ఛాన్స్ ఉంది.

**షమీ ఫిట్‌నెస్‌పై ఆందోళన..**

ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ ఫిట్‌నెస్ విషయంలో ఇంకా స్పష్టత లేదు. విజయ్ హజారే ట్రోఫీలో చివరి రెండు మ్యాచుల్లో ఎనిమిది ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. జస్ప్రీత్ బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నారు. బుమ్రా దూరమైతే మాత్రం షమీ అనుభవం టీమిండియాకు ఉపకరించే అవకాశం ఉంది. రిజర్వ్ బ్యాట్స్‌మెన్‌లలో రింకు సింగ్, తిలక్ వర్మల్లో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉంది.

**చాంపియన్స్ ట్రోఫీకి జట్టు (అంచనా)..**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి / రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, అవేష్ ఖాన్ / మహమ్మద్ షమీ, రింకూ సింగ్ / తిలక్ వర్మ.



# సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు ఐసీసీ ఎంత రేటింగ్ ఇచ్చిందంటే..?

భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో తలపడిన విషయం తెలిసిందే. ఐదు టెస్టులకు ఆతిథ్యం ఇచ్చిన పిచ్‌లకు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. నాలుగు పిచ్‌లు అద్భుతమని.. సిడ్నీ పిచ్‌కు 'సంతృప్తికరమైంది'గా రేటింగ్ ఇచ్చిందని క్రికెట్ ఆస్ట్రేలియా బుధవారం తెలిపింది. ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 31 తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు సైతం అర్హత సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం, అడిలైడ్‌లోని ఓవల్, బ్రిస్బేన్‌లోని గబ్బా, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లోని పిచ్‌లకు అత్యధిక రేటింగ్ పాయింట్లు పొందాయని క్రికెట్ ఆస్ట్రేలియా ఓ ప్రకటనలో పేర్కొంది.

అదే సమయంలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ పిచ్‌కు సంతృప్తికరంగా ఉందంటూ రేటింగ్ ఇచ్చిందని చెప్పింది. వాస్తవానికి సిడ్నీ పిచ్ ఈ సారి బౌలర్లకు బాగా ఉపకరించింది. దాంతో బ్యాట్స్‌మెన్ పరుగులు తీసేందుకు ఇబ్బందిపడ్డారు. క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ ఆపరేషన్స్ చీఫ్ పీటర్ రోచ్ మాట్లాడుతూ ఆయా మైదానాల్లో ప్రత్యేకతను తెలిపే పిచ్‌లను సిద్ధం చేసేందుకు తాము ప్రయత్నిస్తామన్నారు. తాము ఆతిథ్య జట్టుకు అనుకూలంగా, సహకరించేలా పిచ్‌లను సిద్ధం చేయమన్నారు. బ్యాట్‌కు, బంతికి మధ్య మంచి పోటీ ఉండేలా చూస్తామన్నారు. వాతావరణం సన్నాహకాలను ప్రభావితం చేసిందని.. ఎంత నైపుణ్యం కలిగిన క్యూరేటర్లయినా ప్రతికూల వాతావరణంతో ప్రభావితమవుతారని తమకు తెలుసునని పేర్కొన్నారు. ఇక సిడ్నీ పిచ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించారు.

పిచ్‌ను చూసిన సమయంలో ఆవులు మేయవచ్చని, ఇది సరైన టెస్ట్ మ్యాచ్ పిచ్ కాదని చెప్పానన్నారు. ఎందుకంటే మ్యాచ్ నాలుగు, ఐదురోజులు జరగాలని కోరుకుంటారన్నారు. ఇలాంటి పిచ్‌ను భారత్‌లో సిద్ధం చేస్తే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెటర్లు విమర్శించే వారని గవాస్కర్ పేర్కొన్నారు. భారత్ ఎప్పుడూ పిచ్‌లపై ఫిర్యాదు చేయడం కనిపించదన్నారు. భారత్‌లో ఒక రోజులో 15 వికెట్లు కోల్పోవడం నరకంగా ఉండేదన్నారు. ఇక గ్లెన్ మెక్‌గ్రాత్ సైతం పిచ్‌పై ఇంత వరకు భారీగా గ్రాస్‌ను చూడలేదన్నారు. టీమిండియా హెడ్‌కోచ్ గంభీర్ మాట్లాడుతూ.. మనం సాధారణంగా చూసే.. ఇంతకు ముందు చూసిన వికెట్ కాదన్నారు.

# త్రిసా-గాయత్రి శుభారంభం



**కౌలాలంపూర్:** భారత డబుల్స్ జోడీ త్రిసా జాలీగాయత్రి మలేషియా ఓపెన్‌లో శుభారంభం చేసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో త్రిసాగాయత్రి ద్వయం 2110, 2110తో ఒర్నికాసుకిట్టను ఓడించి ప్రిక్వార్టర్స్‌లోకి వెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ మ్యాచ్ వర్షం కారణంగా బుధవారానికి వాయిదా పడింది. లక్ష్యసేన్ 1421, 721తో జెన్ చేతిలో ఓడాడు.

# ఏఎఫ్ఐ అధ్యక్షుడిగా బహదూర్ సింగ్



**చండీగఢ్:** భారత అథ్లెటిక్ సమాఖ్య (ఏఎఫ్ఐ) అధ్యక్షుడిగా మాజీ అథ్లెట్ బహదూర్ సింగ్ సాగూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా సందీప్ మెహతా, స్టాన్లీ జోన్స్ ట్రెజరర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఇక్కడ జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో వారి నియామక ప్రక్రియ పూర్తైంది. సుమరివాలా స్థానాన్ని బహదూర్ భర్తీ చేయనున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com